క్లుప్తంగా

రైతు బజార్‌లో కూరగాయల ధరలు



వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్లలో కూరగాయల ధరలు (కిలో... రూపాయల్లో) టమాట 13, వంకాయ 18, బెండ 45, పచ్చిమిర్చి 45, కాకర 45, బీర 45, క్యాబేజి 11, ఫ్రెంచిబీన్స్ 55, క్యారెట్ 17, దొండ 23–35, చిక్కుడు 55, గోకర 50, బీట్‌రూట్ 17, క్యాప్సికం 45, ఆలు 19, దోస 20, సొర 9, పొట్ల 18, ఉల్లి 12, చామగడ్డ 55. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

రేపు రన్ ఫర్ జీసెస్

మలక్‌పేట: గుడ్ ఫ్రైడే పర్వదినం సందర్భంగా ఈనెల 8న నిర్వహించే రన్ ఫర్ జీసెస్‌ను విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ అధ్యక్షుడు బిషప్ తిమోతి, ప్రధాన కార్యదర్శి జి.సాల్మన్‌రాజ్ కోరారు. శనివారం ఉదయం 6 గంటలకు దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చి నుంచి రన్ మొదలై మూసారంబాగ్, గడ్డిఅన్నారం, సైదాబాద్, మలక్‌పేట వరకు కొనసాగుతుందన్నారు. నల్లగొండ క్రాస్ రోడ్‌లోని ఎంబీ చర్చిలో జరిగే ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బలాల హాజరవుతారని తెలిపారు. క్రైస్తవులు, యువకులు అధిక సంఖ్యలో రన్‌ఫర్ జీసెస్‌కు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఎర్లీబర్డ్‌కు విశేష స్పందన

ఎల్‌బీనగర్: ముందస్తు పన్ను చెల్లింపు కార్యక్రమం ఎర్లీబర్డ్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఈ పథకంలో ఈనెల చివరి వరకు ఆస్తి పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ ఉండటంతో పలువురు ఇంటి యజమానులు పన్ను చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఎల్‌బీ నగర్ మూడు సర్కిళ్ల పరిధిలో రూ.66.89కోట్లు వసూలు లక్ష్యం కాగా... ఇప్పటి వరకు రూ.9.05కోట్లు వసూలయ్యాయి.ఎల్‌బీనగర్ సర్కిల్–3లో రూ.3.15కోట్లు, సర్కిల్ లో 2.9కోట్లు, సర్కిల్ –5లో రూ.3కోట్లు వసూలైనట్లు అధికారులు తెలిపారు. ఇంటి యజమానులందరూ ఎర్లీ బర్డ్ స్కీంలో తమ ఆస్తి పన్నులు చెల్లించి రాయితీ పొందాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తల్లీకూతురు అదృశ్యం


దీప్తి


మాన్విత

మలక్‌పేట: ఏడాదిన్నర పాపతో తల్లి అదృశ్యమైన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ జయంత్ కథనం ప్రకారం.. మూసారంబాగ్ శాలివాహననగర్ వాంబే కాలనీ నివాసి అనిల్(25) విజయవాడకు చెందిన దీప్తి(23) రెండున్నర ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అనిల్ సీసీటీవీ రిపేరర్. వీరికి కూతురు మాన్విత (18 నెలలు) ఉంది. ఇదిలా ఉండగా, దీప్తి రెండు నెలలుగా తన తల్లిదండ్రులతో మాట్లాడుతోంది. ఈ విషయంపై ఈనెల 3న భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. 4వ తేదీ ఉదయం 10 గంటలకు అనిల్ డ్యూటీకి వెళ్లగా, 11 గంటలకు దీప్తి అంగన్‌వాడీ సెంటర్‌కు వెళ్లింది. తర్వాత ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. భార్య,కుమార్తె కనిపించకపోవడంతో స్థానికంగా గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో అనిల్ పోలీసులను ఆశ్రయించగా, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మలక్‌పేట హరిహర క్షేత్రంలో ప్రత్యేక అలంకరణలో ఆంజనేయ స్వామి


ఎల్‌బీనగర్ ప్రసన్నాంజనేయ ఆలయంలో పూజలు చేస్తున్న చైర్మన్ రాజు, ఈఓ ప్రేమ్‌కుమార్


సైదాబాద్‌లో హనుమాన్ చిత్రపటానికి పూజలు చేస్తున్న సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, పగిళ్ల శ్రీనివాస్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

ఎల్బీనగర్, మలక్‌పేట జోన్ల పరిధిలో హనుమాన్ జయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆంజనేయ ఆలయాలు, రామాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, వీహెచ్‌పీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

వైభవంగా శోభాయాత్ర


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

ఎల్‌బీనగర్/మలక్‌పేట జోన్ల బృందం: హనుమాన్ జయంతి శోభాయాత్ర ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో గురువారం వైభవంగా జరిగింది. ఎటు చూసినా కాషాయి జెండాలు రెపరెపలాడాయి.. రోడ్లన్నీ భక్తులతో నిండిపోయాయి... జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మార్మోగాయి. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం నుంచి వేలాదిమంది హనుమాన్ భక్తులతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్ర ఎల్‌బీనగర్, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి, హస్తినాపురం చంపాపేట డివిజన్ల మీదుగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయానికి చేరుకుంది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ పాల్గొని భక్తులకు స్వాగతం పలికారు.

- బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో డీపీఎస్ గ్రౌండ్ నుంచి కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయం వరకు బైక్‌లతో శోభాయాత్ర నిర్వహించారు.
- చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి కర్మన్‌ఘాట్ హనుమాన్ గుడిలో జరిగిన శోభాయాత్రలో పాల్గొన్నారు.
- మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు.
- హయత్‌నగర్ పరిధిలోని వీరన్నగుట్ట నుంచి మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు.
- లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి చంపాపేటలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్నారు.


చంపాపేటలో .. పాల్గొన్న ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి


మన్సూరాబాద్ వీరన్నగుట్టలో శోభాయాత్ర


బాలదానమ్మ బస్తీలో .. శోభాయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

సాయిబాబా ఆలయంలో చండీహోమం

మలక్‌పేట: సలీంనగర్ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పురోహితులు చండీ హోమం నిర్వహించారు. కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, భక్తులు హోమంలో పాల్గొని బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. లోక కల్యాణార్థం ప్రతీ నెలా చండీ హోమం చేయిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం మలక్‌పేట ఫిన్ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్నదానం చేశారు.


చండీహోమంలో పాల్గొన్న భక్తులు

మలక్‌పేటలో రూ.32 కోట్ల ఆస్తిపన్ను వసూలు: డీసీ

చాదర్‌ఘాట్: మలక్‌పేట సర్కిల్–6 పరిధిలో రూ. 32 కోట్ల ఆస్తిపన్ను వసూలైందని డీసీ జయంత్ తెలిపారు. గురువారం మలక్‌పేటలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో మరో రూ. 33 కోట్లు వసూలు కావాల్సి ఉందన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం ప్రభుత్వం ఎర్లీబర్డ్ స్కీం అందుబాటులోకి తీసుకువచ్చిందని, దానిని వినియోగించుకొని ఇంటి పన్నులో 5 శాతం రాయితీ పొందాలని ప్రజలకు సూచించారు. ఎర్లీబర్డ్ స్కీం గూర్చి ఇప్పటికే బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. సర్కిల్ కార్యాలయంలో, పౌరసేవా కేంద్రాల్లో పన్ను చెల్లింపులకు అవకాశం కల్పించామని ఆయన అన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లేష్ హంతకులను కఠినంగా శిక్షించాలి

మన్సూరాబాద్: బుడగ జంగాల కులానికి చెందిన మల్లేష్‌ను బోరువావి వద్ద కరెంట్ చౌర్యానికి పాల్పడ్డాడనే నేపంతో అత్యంత క్రూరంగా హింసించి, హత్య చేసిన నిందితులను శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఖదిజ్ఞాపీ ఇమ్మయ్య, ఖదిజ్ఞాపీ గల్లా గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మల్లేష్‌ను హత్య చేసిన దుండగులను అరెస్టు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు గురువారం వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎల్‌బీనగర్‌లోని జైభారత్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ, మల్లేష్ హత్య జరిగి వారం రోజులైనప్పటికీ ఇంతవరకు హంతకులను అరెస్టు చేయకపోవడం విచారకరమన్నారు. మల్లేష్ భార్యకు ప్రభుత్వం ఉద్యోగం, పిల్లల చదువుల ఖర్చులు ప్రభుత్వమే భరించి ఆదుకోవాలని కోరారు. హత్యకు పాల్పడ్డ నిందితులను అరెస్టు చేసేవరకు జైభారత్ ఉద్యమిస్తోందని తెలిపారు.

డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా: వంగ

చంపాపేట: చంపాపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న ప్రధాన సమస్యలన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని మారుతీనగర్ కాలనీలో రూ.97 లక్షల జీహెచ్ఎంసీ నిధులతో తలపెట్టిన భూగర్భ డ్రైనేజీ విస్తరణ పనులకు ఆయన కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ...కాలనీలో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ విస్తరణకు నోచుకోకపోవటం వల్లే ఎగువ కాలనీల నుంచి వచ్చే వరద, మురుగు నీటితో తరచూ కాలనీలో మురుగు సమస్య వస్తున్నదని అన్నారు. నాలా విస్తరణతో ఆ సమస్యకు చెక్ పడుతుందన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు నర్సింహాచారి, సుధాకర్, పురుషోత్తంరెడ్డి, జనార్దన్‌రెడ్డి, రామారావు, నాయకులు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, సద్ది సందీప్‌రెడ్డి, సుంకరి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో నల్లు ఇంద్రసేనారెడ్డి


మలక్‌పేటలో బీజేపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఇంద్రసేనారెడ్డి, కార్పొరేటర్లు

మలక్‌పేట: రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ కేంద్ర నాయకత్వం ముందు కెళ్తున్నదని పార్టీ జాతీయ నాయకుడు నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. మలక్‌పేట నియోజకవర్గం సలీంనగర్‌లోని జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డిలతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్‌చందర్, దేవేందర్, రమేష్‌రెడ్డి, లింగాల హరిగౌడ్, నవీన్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, కొప్పుల దినేష్, వై.సురేందర్, జక్కా మోహన్‌రెడ్డి, గజానంద్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

అక్బర్‌బాగ్‌లో..

డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నరేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.సీనియర్ నేత బి.నర్సింహ పార్టీ జెండాను ఎగురవేశారు. నాయకులు రాజేశ్వర్ గుప్తా, ఎల్‌బీ శాస్త్రి, అశోక్‌రెడ్డి, సత్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

సైదాబాద్ డివిజన్‌లో...

డివిజన్ పరిధిలోని శివాజీ చౌక్, వినయ్‌నగర్ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీల్లో నిర్వహించిన బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, వీరేంద్రబాబు యాదవ్, శ్రీనివాస్, అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

చంపాపేట డివిజన్‌లో...

డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి వేడుకల్లో కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ సుమిత్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు సంజయ్‌గౌడ్, నాయకులు సద్ది సందీప్‌రెడ్డి, రమేష్‌గౌడ్, దశరథగౌడ్, అమిత్ పాల్గొన్నారు.

మన్సూరాబాద్ డివిజన్‌లో...

డివిజన్ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ చౌరస్తా, ఇందిరానగర్ చౌరస్తా, ప్రియదర్శినీకాలనీ వై జంక్షన్ వద్ద కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

'ఇంటింటికీ సీపీఐ'ని జయప్రదం చేయాలి


ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంవాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రవీంద్రచారి, కృష్ణ తదితరులు

నాగోలు: ఈనెల 14 నుంచి వచ్చే నెల 15 వరకు నిర్వహించనున్న ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి ఆందోజు రవీంద్రచారి పిలుపునిచ్చారు. గురువారం న్యూనాగోలు కాలనీలోని సీపీఐ ప్రజాసంఘాల కార్యాలయం ఎస్సీ దాంగే భవన్‌లో సీపీఐ డివిజన్ శాఖ సెక్రెటరీలు, అసిస్టెంట్ సెక్రటరీలు, ప్రజా సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని అన్నారు. నగరంలో ఉన్న పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. బీజేపీ కో హఠావో.. దేశ్‌కో బచావో అనే నినాదంతో సీపీఐ చేపట్టనున్న ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సమితి నాయకులు బోడ్డుపల్లి కృష్ణ మేడ్చల్, జైపురికాలనీ శాఖ సెక్రెటరీ రాములు, మండల కౌన్సిల్ సభ్యులు భూపతి సురేష్, లలిత, రాసమల్ల రాజేందర్, మధు, నరసింహ, సహదేవ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ'

హయత్‌నగర్: రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా అని ఎల్‌బీనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్యాం చరణ్‌రెడ్డి విమర్శించారు. టెన్త్ పేపర్ లీకేజీని నిరసిస్తూ గత సోమవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో పాల్గొన్న చరణ్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపగా గురువారం బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం కనీసం పదో తరగతి పరీక్షలను కూడా సరిగ్గా నిర్వహించలేకపోతున్నదని, పరీక్ష పత్రాల లీకేజీతో సంబంధం ఉన్నవారిని పట్టుకోకుండా ఆందోళనకారులను అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పరీక్ష పత్రాలను లీక్ చేసిన వారిని కఠినంగా శిక్షించే వరకు యూత్ కాంగ్రెస్ తమ ఆందోళనలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యదర్శిగా విష్ణువర్ధన్‌రెడ్డి


రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన విష్ణువర్ధన్‌రెడ్డి

లింగోజిగూడ: కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఎల్‌బీనగర్‌కు చెందిన జనంపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోషల్ మీడియా రాష్ట్ర కో–ఆర్డినేటర్ పీతం నవీన్ గురువారం విష్ణువర్ధన్‌రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం గతంలో చేసిన పనులను, చేస్తున్న పనులను ప్రజల్లోకి సోషల్ మీడియా ద్వారా తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు .తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవి ఇచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కో– ఆర్డినేటర్ నవీన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

పేదల అకౌంట్లలో రూ.15 లక్ష వాగ్దానం ఏమైంది?

ప్రధానికి కాంగ్రెస్ నాయకుల పోస్ట్‌కార్డులు


ప్రధానికి పోస్ట్ కార్డ్‌లు పోస్ట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 2014 ఎన్నికల సందర్భంగా పేదల బ్యాంక్ ఖాతాల్లో వేస్తానన్న రూ.15 లక్షల రూపాయలు, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని టీపీసీసీ సభ్యుడు, మహేశ్వరం నియోజవర్గ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి ప్రశ్నించారు. రామకృష్ణాపురం డివిజన్, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, మహమ్మద్ గుల్షన్ ఆధ్వర్యంలో పేదలకు బ్యాంక్ అకౌంట్లలో నగదు జమ చేయాలని, యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్‌కేపురంలో గురువారం ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డ్ ఉద్యమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన భాస్కర్ రెడ్డి ... మా బ్యాంకు ఖాతాల్లోకి పంపుతామని మీరు వాగ్దానం చేసిన రూ. 15 లక్షలు ఎప్పుడు పంపుతారో దయ చేసి చెప్పాలని ప్రధానిని కోరుతూ లేఖ రాశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, రాష్ట్ర యువజన నాయకులు సి.ఉపేందర్ రెడ్డి, నల్లెంకి ధనరాజ్ గౌడ్, గట్ల రవీంద్ర, బొడ్డుపల్లి మహేందర్, తలటి రమేష్ నేత, శివ, రాజు నాయక్, ప్రేమ్ నాయక్, భాస్కర్ నాయక్, కల్యాణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.